ప్రజల చేతిలో ఆయుధం సమాచార హక్కు చట్టం

ఆర్కేపురం, జనవరి 12 : కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని గత ప్రభుత్వం ప్రజల చేతిలో ఆయుధంగా ఉండే సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడిచాయని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శుక్రవారం కొత్తపేటలోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కాచం సత్య నారాయణగుప్త ఆధ్వర్యంలో సమాచార హక్కు వికాస సమితి 8వ రాష్ట్ర మహాసభ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ప్రధాన సమాచార కమిషనర్ వర్రే వెంకటేశ్వర్లు హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎండీ ఖలీల్, వివిధ జిల్లాల సమాచార వికాస సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

దరఖాస్తుల డేటా ఎంట్రీ పూర్తి

మహేశ్వరం, జనవరి 12: ప్రజా పాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ నమోదు ప్రక్రియ పూర్తి చేసినట్లు ఎంపీడీవో నర్సింహులు తెలిపారు. మహేశ్వరం మండల పరిధిలోని మొత్తం 15, 332 దరఖాస్తు ఫారాలను డేటా ఎంట్రీని ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

మారుతినగర్‌లో స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మీర్‌పేట్‌లో వివేకానందుడి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి

చంపాపేట, జనవరి12: స్వామి వివేకానంద యువతకు ఆదర్శమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకల్లో భాగంగా శుక్రవారం చంపాపేట డివిజన్ పరిధిలోని మారుతినగర్ కాలనీ పార్క్‌లోని వివేకానంద విగ్రహం వద్ద కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై సంక్షేమ సంఘం అధ్యక్షుడు మణికొండ రమేశ్, ఉపాధ్యక్షుడు బల్‌రాం రెడ్డి, కృష్ణబాబు దొర, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి నవీన్‌చారి, మాజీ అధ్యక్షుడు రఘునందన్ రెడ్డి, ఇజాపా ఆనంద్‌తో కలిసి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకోజు కృష్ణమాచారి, ఓరుగంటి వెంకటేశం గౌడ్, బీఆర్‌ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్ రెడ్డి, నాయకులు కట్ట వెంకటేశ్, చీర శ్రీనివాస్, రవిముదిరాజ్, సురేందర్‌రెడ్డి, ఉమామహేశ్వర్, భానుప్రకాశ్ రెడ్డి, నిషికాంత్‌రెడ్డి, సామ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో..

బడంగ్‌పేట్, జనవరి 12: యువత వివేకానందుడి అడుగు జాడల్లో నడువాలని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, రాష్ట్ర బంజార సంఘం నాయకులు ముడావత్ దీప్లాల్ చౌహాన్ కార్పొరేటర్లు సిద్ధాల లార్డ్స్ బీరప్ప, లావణ్య బీరప్ప, బొక్క రాజేందర్‌రెడ్డి, ధనలక్ష్మి రాజ్‌కుమార్, బాలమణి, గౌరీశంకర్,నవీన్‌గౌడ్, జ్యోతి కిశోర్, దేవాలయ డైరెక్టర్లు యాదగిరి,జ్ఞానేశ్వర్‌చారి, జంగయ్య,సుర్వి లత శేఖర్‌గౌడ్, పెద్ద బీరప్ప, అర్జున్, గోపి యాదవ్, దయానంద్ ముదిరాజ్, భూపేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

హయత్‌నగర్, జనవరి 12 : నేటి యువత స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జ్యోత్స్నప్రభ సూచించారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ జాహెదాబేగం,విద్యాసాగర్, డాక్టర్ కె.సురేశ్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ ధన్‌రాజ, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

సలీంనగర్‌లో...

మలక్‌పేట, జనవరి 12: బీజెవైఎం ఆధ్వర్యంలో సలీంనగర్‌లోని భాగ్యనగర జిల్లా కార్యాలయం వద్ద నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకలకు మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగ్యనగర జిల్లా ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్ రెడ్డి, బొక్క మధుసూదన్‌రెడ్డి, మూసారాంబాగ్ డివిజన్ అధ్యక్షుడు కొప్పుల దినేశ్, మాజీ అధ్యక్షుడు యాదగిరి, గౌర దేవేందర్, రంజిత్, ప్రవీణ్‌యాదవ్, కొండారెడ్డి, ఉదయ్, పరశురాం, సంతోశ్, కొంగర ప్రవీణ్, వెంకటేశ్, బీజెవైఎం నాయకులు భరత్, దినేశ్, మల్లేశ్, ఉమేశ్, సంతోశ్ తదితరులు పాల్గొన్నారు.

సైదాబాద్‌లో..

సైదాబాద్, జనవరి 12: స్వామి వివేకానంద 161వ జయంతిని సైదాబాద్ ఎస్బీహెచ్-బీ కాలనీ, ఎల్‌సీహెచ్ కాలనీ పార్క్, ఐఎస్ సదన్ ప్రెస్ కాలనీలోని స్వామి వివేకానంద విగ్రహాలకు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివేకానంద శిలాస్మారకం, వివేకానంద కేంద్రం-కన్యాకుమారి ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్బీహెచ్-బీ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వివేకానంద కేంద్రం ప్రముఖ్ డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, డాక్టర్ కోమాలంబ, సహ ప్రముఖ్ సామ్రాజ్యం, ఎస్బీహెచ్ మాజీ డైరెక్టర్ డాక్టర్ ఆనంద కృష్ణారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రామరాజు, ఆత్మకూరి మురళీ కృష్ణ, ఎస్బీహెచ్-బీ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు రావికంటి శ్రీనివాస్, అమ్రేశ్, ప్రభు, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు. ఎల్‌ఐసీ కాలనీ పార్క్‌లోని స్వామి వివేకానంద విగ్రహానికి సైదాబాద్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని ప్రెస్ కాలనీలోని వివేకానంద విగ్రహానికి యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి వీరేంద్రబాబు నివాళులర్పించారు.

మాదన్నపేటలో ...

మాదన్నపేట, జనవరి 12: భాగ్యనగర ప్రజాహిత సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంత్యుత్సవాలు మాదన్నపేట శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా శిశు మందిర్ పాఠశాలకు ఎన్నో సేవలు అందించిన ప్రధానోపాధ్యాయురాలు నిర్మలను సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర ప్రజాహిత సమితి సభ్యులు వక్త వెంకట్ నివాస్‌జీ కృష్ణా రెడ్డి, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏక్తా జనశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

ఛాదర్‌ఘాట్ జనవరి 12: ఏక్తా జనశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంత్యుత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్,ఐలేశ్,విట్టల్,మహేశ్,శివ పాల్గొన్నారు.

సరూర్‌నగర్ డివిజన్‌లో...

ఆర్కేపురం, జనవరి 12 : దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దశదిశలా చాటిన మహోన్నతమైన వ్యక్తి స్వామి వివేకానంద అని సామాజి సేవావేత్త చిలుకా ఉపేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సరూర్‌నగర్ డివిజన్‌లో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమానికి చిలుకా ఉపేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అలేటి కిరణ్, రాజునాయక్, కిశోర్, సూర్యపాల్, శ్రీశైలం, భాస్కర్‌నాయక్, ఖలీద్, ప్రేమ్, హరినాయక్, రవి, శ్రీను, నగేశ్ పాల్గొన్నారు.

కందుకూరులో....

కందుకూరు. జనవరి 12 : స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడువాలని ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు కందాడి శ్రీరామ్ అన్నారు. శుక్రవారం వివేకానంద జయంతిని పురస్కరించుకొని మండల శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ శ్రీశైలం జాతీయ రహదారిపై వివేకానందుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి భానుప్రసాద్, సోషల్ మీడియా కన్వీనర్ సాయి, జగదీశ్, సంపత్, రాజేశ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నాదర్‌గుల్‌లో...

బడంగ్‌పేట, జనవరి12: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్‌లో స్వామి వివేకానంద జయంతిని నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు.వివేకానంద కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు.

వివేకానంద నగర్‌లో..

ఎల్బీనగర్, జనవరి 12: వివేకానంద నగర్‌లో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రవీణ్, బిచినేపల్లి వెంకటేశ్వర్‌రావు, రమేశ్ ముదిరాజ్, జక్కల శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు.

పండుగకు ఊరెళ్తున్నారా..జాగ్రత్త

హయత్‌నగర్, జనవరి 12 : సంక్రాంతి పండుగకు ఊరెళ్తున్నవారు జాగ్రత్తలు పాటించాలని హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం హయత్‌నగర్ డివిజన్‌లోని సూర్యనగర్ ఫేజ్-1, సూర్యనగర్ ఈస్ట్, పద్మాలయనగర్ కాలనీల్లో 'అవేర్‌నెస్ ప్రోగ్రాం'ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ కాలనీల్లో పోలీస్ పెట్రోలింగ్, మొబైల్, బ్లూకోట్స్ 24 గంటలూ గస్తీ తిరుగుతున్నారని తెలిపారు. పండుగకు ఊరెళ్తున్నవారు తమ ఇంట్లో విలువైన వస్తువులను ఉంచరాదని, మెయిన్ డోర్‌కు తాళాలు వేసి విలువైన వస్తువులను భద్రపరచాలని కోరారు. వీధుల్లో అనుమానిత వ్యక్తులు సంచరించిన, కనిపించిన డయల్-100కు కాల్ చేసి సమాచారమివ్వాలని సూచించారు. కాలనీ సంక్షేమ కమిటీ సభ్యులు లోకల్ వాట్సాప్ గ్రూపుల్లో కాలనీవాసులు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సురేశ్, నర్సింహ, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యనగర్ కాలనీలో కాలనీవాసులకు సూచనలు చేస్తున్న ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది

ప్రభుత్వ దవాఖాన పరిశీలన

మహేశ్వరం, జనవరి 12: మహేశ్వరం ప్రభుత్వ దవాఖానలో వైద్య సేవలను శనివారం రాష్ట్ర వైద్యబృందం పరిశీలించారు. మహేశ్వరం నియోజక వర్గం కందుకూరులో మెడికల్ కాలేజ్ మంజూరు కావడంతో వైద్య బృందం మహేశ్వరం, షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విమల థామస్ డైరెక్టర్ నిజామాద్ , డాక్టర్ సత్యనారాయణ మహేశ్వరం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్, కె.జె కిశోర్ కుమార్ హెచ్‌వోడీ నిజామాబాద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వినియోగించుకోవాలి

మహేశ్వరం, జనవరి 12: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ సుదర్శన్‌యాదవ్ సూచించారు. శుక్రవారం మహేశ్వరం మండల కేంద్రంలో వికసిత్ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకున్నపుడే ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు బస్వ పాపయ్యగౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సుదర్శన్‌రెడ్డి బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు కరోళ్ల చంద్రయ్య ముదిరాజ్, నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకుడు కార్తీక్‌రెడ్డి

కబడ్డీ పోటీలు ప్రారంభం

మహేశ్వరం, జనవరి 12: క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి అన్నారు. శనివారం పెండ్యాల గ్రామంలో సత్తి జ్ఞాపకార్థం సత్తి అంజిరెడ్డి, రాంరెడ్డి, లక్ష్మారెడ్డి, అంజిరెడ్డి ఆర్థిక సహకారంతో నిర్వహించే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను బీఆర్‌ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కబడ్డీకి మంచి గుర్తింపు ఉందన్నారు. క్రీడారంగంలో రాణించిన వారికి ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయని అన్నారు. క్రీడలలో గెలుపోటములను సమానంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మంత్రి సంధ్య రాజేశ్, స్లీవారెడ్డి, మోతీలాల్‌నాయక్, శివిరాజునాయక్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి నాయకులు అంబయ్యయాదవ్, నవీన్, రామక్రిష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల నిర్మాణ స్థలం పరిశీలన

కందుకూరు, జనవరి 12 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం జిల్లా మెడికల్ కళాశాల నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని అధికారుల బృందం శుక్రవారం పరిశీలించారు. మాజీ సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కళాశాల మంజూరు చేశారు. దీంతో బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆ కళాశాలను కందుకూరు ఫార్మాసిటీ కోసం సేకరించిన భూముల్లో ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి సూచించడంతో ఆమె మీర్‌ఖాన్‌పేట్ రెవెన్యూ పరిధిలో మెడికల్ కళాశాలకు భూమిని కేటాయించారు. మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతో శంకుస్థాపన చేయించారు. ఇంతలో ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తహసీల్దార్ గోపాల్ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలకు కేటాయించిన స్థలాన్ని అధికారుల బృందం సభ్యులు డాక్టర్ విమళ థామస్, డైరెక్టరు (మెడికల్ కళాశాల సిద్ధిపేట), సత్యనారాయణ, ప్రిన్సిపాల్(జీఎంసీ మహేశ్వరం) డాక్టర్ కిశోర్ కుమార్ జీఎంసీ(నిజామాబాద్) పరిశీలించారు. తాము ప్రభుత్వ ఆదేశాల మేరకు పరిశీలించామని వివరాలను ప్రభుత్వానికి అందజేస్తామని వారు తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

కందుకూరు. జనవరి 13 : మండల పరిధిలోని ఆకులమైలారం లో బీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. పోటీలను పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, సర్పంచ్ గొరిగే కళమ్మ రాజు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యువకులు కలిసి మెలిసి ఆటలను నిర్వహించడం సంతోషకరమన్నారు. క్రీడల తో స్నేహ సంబంధాలు మెరుగుపడుతాయన్నారు. మాజీ ఉప సర్పంచ్ పొన్న అంజయ్య క్రీడలకు సహకరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పొన్న అంజయ్య, పాండు, సురేశ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, సర్పంచ్ కళమ్మ

బాలికపై అసభ్య ప్రవర్తన

పోక్సో చట్టం కింద కేసు నమోదు

బడంగ్‌పేట, జనవరి12: బాలికపై సవితి తండ్రి అసభ్యకరంగా ప్రవర్తించిన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. డీఐ సత్యనారాయణ వివరాల ప్రకారం.. జల్‌పల్లికి చెందిన దంపతులకు పదమూడు సంవత్సరాల కూతురు ఉంది. కాగా తరుచుగా గొడవలు జరుగుతుండటంతో భార్యా భర్తలు విడిపోయారు. దీంతో కూతురు తల్లివద్దనే ఉంటుంది. కాగా సదరు మహిళ ఆటో డ్రైవర్‌ను మరో వివాహం చేసుకుంది. కాగా ఆమెకు మళ్లీ ఇద్దరు కూతుర్లు జన్మించారు. పెద్ద కూతురు మూడు సంవత్సరాలు, చిన్న కూతురు సంవత్సరం వయస్సు కలిగి ఉంది. తన ఇద్దరు కూతుర్లను ఇంటి వద్దనే ఉంచి చిన్న కూతురును తీసుకొని జల్‌పల్లి విల్లాలో పాచిపని చేసేది. అయితే తన 13 సంవత్సరాల కూతురుపై వారం రోజులుగా భర్త అసభ్యకరంగా ప్రవర్తించ సాగాడు. గమనించిన చిన్న కూతురు జరిగిన విషయాన్ని తల్లికి వివరించింది. దీంతో భర్తపై ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఐ సత్యనారాయణ తెలిపారు.

పక్కపక్కన ఉన్న రెండిండ్లల్లో చోరీ

బడంగ్‌పేట, జనవరి12: రెండు పక్కపక్కన ఉన్న ఇండ్లల్లో దొంగలు చొరబడి బంగారు ఆభరణాలు అపహరించిన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఎస్ఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని సర్దార్ నగర్‌కు చెందిన లక్ష్మమ్మ ఇంట్లోకి దొంగలు దూరి 50 తులాల వెండి, నడుము పట్టి,నగదును ఎత్తుకెళ్లారు. పక్కన ఉన్న పావని ఇంట్లోకి చొరబడి ఆమె మెడలోంచి రెండు తులాల బంగారు పుస్తెల తాడు లాక్కొని వెళ్లారు. లక్ష్మమ్మ, పావని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రౌడీషీటర్ హత్య కేసులో నిందితుల అరెస్టు

బడంగ్‌పేట, జనవరి12: రౌడీషీటర్ ముబారక్ సిగర్‌ను దారుణంగా హత్య చేసిన ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి తెలిపారు. ఎస్‌వోటీ డీసీ మురళీధర్, మహేశ్వరం అడిషనల్ డీసీపీ సత్యనారాయణతో కలిసి డీసీపీ సునీతా రెడ్డి వివరాలు వెల్లడించారు. బాలాపూర్ మండల పరిధిలోని కొత్తపేట అబుబాకర్ కాలనీకి చెందిన ముబారక్ బీన్ అబ్దుల్లా అలియాస్ ముబారక్ సిగార్‌పై 23 కేసులు ఉన్నట్లు తెలిపారు. క్యాబాకాలనీకి చెందిన రౌడీషీటర్ షేక్ ఇస్మాయిల్ అలియాస్ అదిల్ పాతనేరస్తుడు. రౌడీషీటర్ షేక్ అమీర్ అలియాస్ షా సహెబ్ అలియాస్ ఇబ్రహీం, మహుమ్మద్ సయ్యద్ అలియాస్ నసీర్ పై రెండు కేసులు ఉన్నాయి. అదే ప్రాంతానికి చెందిన షేక్ హుసేన్, అబ్దుల్ ఫరీద్ ఖాన్, సయ్యద్ ఖాజా, సయ్యద్ ఇలియాస్, మహుమ్మద్ సమీర్ స్నేహితులు. ముబారక్ సిగర్ వద్ద రెండు మొబైల్ ఫోన్లను ,నగదును తీసుకున్నారు. దీంతో ముబారక్ సిగర్ అడగడంతో హత్య చేయాలని అనుకున్నారు. ఈనెల 10న అర్ధరాత్రి ముబారక్ సిగర్ వాదేయే ముస్తాఫాకు చేరుకోగా అదే సమయంలో షేక్ ఇస్మాయిల్ , షేక్ అమీర్, మహుమ్మద్ సయ్యద్, షేక్ హుస్సేన్, అబ్దుల్ ఫరీద్ ఖాన్, సయ్యద్ ఖాజా, సయ్యద్ ఇలియాస్, మహుమ్మద్ సమీర్ గొడవకు దిగి ముబారక్ సిగార్‌ను విచక్షణ రహితంగా దాడి చేసి హత్య చేశారు. ఎనిమిది మందిని బాలాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీసీపీ సునీతా రెడ్డి

ఏటీఎం ధ్వంసం చేసిన నిందితుల అరెస్టు

బడంగ్‌పేట, జనవరి12: ఏటీఎంను ధ్వంసం చేసిన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తుక్కుగూడలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏటీఎంను గురు వారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి ధ్వంసం చేశాడని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏటీఎంల ఇన్‌చార్జి వంశీ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాలను పరిశీలించి జల్‌పల్లి గేటుదగ్గర నివసించే మహుమ్మద్ అబ్దుల్, మోమిన్ ఖాన్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నేరం అంగీకరించడంతో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఐ సత్యనారాయణ తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన డీసీపీ జానకి

సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీగా జానకి పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం బహుజన సమాజ్‌వాది పార్టీ మలక్‌పేట నియోజక వర్గం ఇన్‌చార్జి అలుగోల రమేశ్ పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్‌వాది పార్టీ మలక్‌పేట నాయకులు నరేందర్ నాయక్, సైదాబాద్ డివిజన్ నాయకులు మురళీకృష్ణ, దిలీప్ పాల్గొన్నారు. -సైదాబాద్, జనవరి 12

ఘనంగా ధనుర్మాస ప్రవచనోత్సవాలు

మలక్‌పేట, జనవరి 12: తిరుప్పావై ధనుర్మాస ప్రవచనోత్సవాల్లో భాగంగా మూసారాంబాగ్‌లోని ఆండాళ్ నిలయంలో 'కూడారై వెల్లుంశీర్'(ఆండాళ్ తల్లికి నిరాటోత్సవం) ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా రంగనాథులకు 108 గంగాళాలతో క్షీరాన్న నైవేధ్యాన్ని, అక్కార వడిశల్‌ను సమర్పించారు. శ్రీమాన్ అప్పన్ కందాడై పెరుమాళ్లాచార్య స్వామి తిరుప్పావై పాశురం, ప్రవచనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు వేకువజాము నుంచే పెద్దసంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తిరుప్పావై ప్రభంజనం, గోదాదేవి వైభవం గురించి అప్పన్ కందాడై పెరుమాళ్లాచార్య స్వామి వివరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి హారతి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆండాళ్ నిలయం నిర్వాహకురాలు లక్ష్మీదేవి, రూపాదేవి, రామకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గోదా రంగనాథ స్వామికి అభిషేకం చేస్తున్న అర్చకులు, లక్ష్మీదేవి, రూపాదేవి

గోదా రంగనాథ స్వాములకు సామూహిక పూజలు నిర్వహిస్తున్న మహిళలు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆర్కేపురం, జనవరి 12 : విజయనగర్ కాలనీ, ఆనంద్‌నగర్, ఆల్ ఇండియా రేడియో, కల్వంచ, శారదానగర్ 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా శనివారం ఈ దిగువ తెలిపిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు సరూర్‌నగర్ విద్యుత్‌శాఖ డీఈ కె.కె.రామకృష్ణ తెలిపారు. విజయనగర్ కాలనీ ఫీడర్ పరిధిలో ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ఆర్టీసీ కాలనీ, ఆర్టీసీ సూపర్‌వేజర్ కాలనీ, బృందావన్ కాలనీ, వినాయకనగర్, ప్రగతినగర్, విజయనగర్ కాలనీ, ప్రియదర్శి కాలనీ, నాగార్జున కాలనీ, విష్ణునగర్ పరిసర ప్రాంతాలు, ఆనంద్‌నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు పద్మావతి కాలనీ, ఆనంద్‌నగర్, సాయి పద్మావతి కాలనీ, సాయిబాబా దేవాలయం పరిసర ప్రాంతాలు, ఆల్ ఇండియా రేడియో స్టేషన్ పరిధిలో ఆల్ ఇండియా రేడియో స్టేషన్ పరిసర ప్రాంతాలు, కల్వంచ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శాంతినగర్, శారదానగర్, నర్సింహారావునగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు.

ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలో..

సైదాబాద్, జనవరి 12 : విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డీఈఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ రేస్‌కోర్స్ రోడ్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 11గంటల వరకు, 11కేవీ మలక్‌పేట ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు, 11కేవీ ఎంసీ కాలనీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, 11కేవీ హరిహర క్షేత్రం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.